# నినావత్ పత్య నాయక్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** అమంగల్ మండలంలోని బి ఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు గిరిజన సంఘాల రాష్ట్ర నాయకుడు నేనావత్ పత్య నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్భయంచడం ఈ సందర్భంగా, బి ఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్,మాజీ మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్, మర్రి జనార్దన్ రెడ్డి, రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, ముఖ్య అతిథులుగా పాల్గొని కేక్ కటింగ్ చేసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో,మాజీ జడ్పీటీసీ లు అనురాధ దశరథ్ నాయక్, కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహ రెడ్డి, మాడుగుల మాజీ ఎంపీపీ జైపాల్ నాయక్, పార్టీ సీనియర్ నాయకులు లాలయ్య గౌడ్ , వీరయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి తలకొండపల్లి నరసింహ,తలకొండపల్లి మండల ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు గోపాల్ నాయక్, మాజీ ఎంపీటీసీ సరిత పంతునాయక్, మాజీ సర్పంచ్ సోనాశ్రీనూనాయక్, చుక్క నిరంజన్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాములు యాదవ్, సయ్యద్ ఖలీల్, గుత్తి బాలస్వామి, మాజీ కౌన్సిలర్ రాధమ్మ వెంకటయ్య,యూత్ వింగ్ అధ్యక్షులు వడ్డే వెంకటేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు లండం యాదయ్య, ఎస్టీ సెల్ అధ్యక్షులు రమేష్ నాయక్, మాజీ డైరెక్టర్ రమేష్ నాయక్, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి వడ్డెమోని శివకుమార్, మాజీ వార్డ్ మెంబర్ సాయిలు, సోషల్ మీడియా కన్వీనర్ గణేష్ నాయక్, మహేష్ నేత, వరికుప్పల గణేష్, జగన్ నాగిల్ల, లండం గిరి, మల్లేష్ నాయక్ రాకేష్ నాయక్, వెంకటయ్య, ప్రకాష్, మహేష్, కొమ్ము ప్రసాద్, పంతునాయక్ శ్రీకాంత్, కుమార్, సోమ్లా, ఉమ్లా, హేమ్లా, క్రాంతి చక్రి, రాజు, నరేష్, మణిపాల్, మల్యా, శ్రీను, శ్రీను, రాజు, దేవేందర్, సతీష్, రమేష్, శివ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ఢీకొట్టడంతో వ్యక్తి మృతి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** మాడ్గుల మండలం నర్సం పల్లి గ్రామానికి చెందిన పోలే మొగులయ్య ( 45) ట్రాక్టర్ వెనక నుండి ఢీకొట్టడంతో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు శుక్రవారం మృతుడు తన భార్య, అన్న కుమారుడు బైక్ పై బ్యాంకు పని నిమిత్తం ఇర్విన్ గ్రామానికి వెళ్తుండగా మార్గ మధ్యలోని చౌటకుంట తాండ సమీపంలో ముందు ఉన్న ట్రాక్టర్ ఎదురుగా వస్తున్న ట్రాక్టర్‌కు సైడ్ ఇవ్వడానికి గమనించకుండా వెనక్కి నడపడంతో ప్రమాదం జరిగి అక్కడికక్కడే మృతి చెందినట్లు వెల్లడించారు.

## కల్వకుర్తి పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా మేకల రాజేందర్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలోని పద్మశాలి భవన్ లో ఎన్నికల అధికారులు భావండ్ల వెంకటేష్, మేకల వెంకటేశం భావాండ్ల శ్రీను క్యామ మల్లేష్, పున్న సురేష్ ఆధ్వర్యంలో మేకల రాజేందర్ నీ అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగింది.ప్రధాన కార్యదర్శిగా మాకం రమేష్, కోశాధికారిగా గంజి ప్రసాద్, కల్వకుర్తి పట్టణ మాజీ అధ్యక్షులు నాగుల వెంకటేశ్వర్లు, భావండ్ల మధు, ఆధ్వర్యంలో కమిటీని నియమించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మేకల రాజేందర్ మాట్లాడుతూ, పద్మశాలి సంఘం సమాజానికి అవసరం పడే విధంగా పని చేస్తానని , రాజకీయాలకు అ తీతంగా అందరూ సహకరించాలని కోరారు.

## పేదల పాలిట వరం ముఖ్యమంత్రి సహాయ నిధి

**బాధితుని చెక్కు అందజేసిన రాములు యాదవ్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** చారకొండ మండలం జూపల్లి గ్రామానికి చెందిన చింతకుంట్ల కిష్ణమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోనే ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స తీసుకోవడం జరిగింది నిరుపేద కుటుంబానికి చెందిన కావడంతో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా 25,000 రూపాయల చెక్కును శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఓబీసీ రాష్ట్ర నాయకులు, రాములు యాదవ్ అందించారు. కార్యక్రమంలో, నాయకులు సిరాజ్, శ్రీనివాస్ గౌడ్, వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాబిన్ హుడ్ పండుగల సాయన్న 163 జయంతి

**కొత్త గ్రామంలోని ముదిరాజుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జయంతి ర్యాలీ**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండలం కొత్త గ్రామంలోని పండుగల సాయన్న చిత్రపటాన్ని ట్రాక్టర్ పై పెట్టి గజమాలతో కొత్త గ్రామంలో ఊరేగింపు చేసి అంగ రంగ వైభవంగా డీజే చెప్పులతో డ్యాన్స్ లాడుతూ కొత్త గ్రామం పంచాయతీ ప్రధాన కూడలిలో పండుగ సాయన్న విగ్ర ప్రతిష్టాపనకు భూమి పూజ నిర్వహించారు పండుగల సాయన్న మహబూబ్ నగర్ జిల్లా నవాబుపేట మండలం విరిగోనిపల్లి గ్రామంలో తండ్రి అనంతయ్య తల్లి సాయమ్మ పుణ్య దంపతులకు పుట్టిన పండుగల సాయన్న నిజాం నవాబుల ఏలుతున్న రోజుల్లో తెలంగాణ ప్రాంతంలో గ్రామాలలో పరిస్థితులు అత్యంత దారుణంగా ఉండేవి వాళ్ళ ధన మాన ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమని అన్ని ఉన్న అనాధల బ్రతికేవారు పెట్టుబడిదారీ వ్యవస్థ పెత్తందారు వ్యవస్థ రాజ్యం వెళుతున్న రోజులు దొరలు జమీందారులు ఎక్కడ వాళ్ల ఉసురు తీస్తారనన్న భయంతో బ్రతికేటి రోజులు బహుజన వీరుడు పండుగల సాయన్న ఈ నైజాం నవాబులను ఆనాడు ఎదుర్కోవాలంటే ఒక్కడి వల్ల కాదు తనలాంటి యువకులను కొందరిని పోగు చేసి యువకులకు కత్తిస్సాం కట్టేసాం లాంటివి ఎన్నో శిక్షణలు ఇచ్చి నిజాం నవాబులపై సంపూర్ణంగా యుద్ధానికి తయారుచేశాడు ఒక్కసారిగా దొరల గడిలను బద్దలు కొట్టి వల సంపదను దోచుకొని పేద ప్రజలకు పంచిపెట్టి వాళ్ళ ఆకలి తీర్చాడు పండుగల సాయన్న రెండు భుజాలపై గొర్రె పొట్టేళ్లను పెట్టి ఒక గ్రామంలో అడుగుపెట్టారంటే ఆ గ్రామంలో పండుగ వాతావరణం నెలకొల్పేది పండుగలకు సాయన్న ఒక గ్రామంలో రెండు మూడు రోజులు ఉండి వాళ్లకు ధైర్యాన్ని ఇచ్చి నేను మీకు ఉన్నానంటూ వాళ్లకు భరోసా కల్పించి మరో గ్రామానికి వెళ్ళేది పండుగలు సాయన్న ఇలా ఎన్నో గ్రామాలకు వెళ్లి పేద ప్రజలకు అండగా నిలిచిన పండుగల సాయన్న ఈరోజు ఆయన జయంతి సందర్భంగా ఆయన చేసిన త్యాగం ఎంతో గొప్పదని కొత్త గ్రామ ముదిరాజులు కొనియాడారు గ్రామంలో మళ్లీ జయంతి వరకు పండగల సాయన్న విగ్రహ ప్రతిష్టాపన చేసి అంగరంగ వైభవంగా ఆయన చరిత్రను ప్రతి పల్లె పల్లెకు చేరేలా తెలిసేలా చేస్తామని వారు అన్నారు

# అచ్చంపేటలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం

**మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** అచ్చంపేట నియోజకవర్గం లో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం పట్టణంలోని ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్,లక్ష్మ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్,మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, విష్ణు వర్దన్ రెడ్డి,పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ,మాజీ ఎమ్మెల్యే గువ్వల బాల్ రాజు నీ కె సి ఆర్ ప్రభుత్వం రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా మరియు ప్రభుత్వ విప్ గా అవకాశం ఇవ్వడం జరిగింది అని,తన స్వంత లాభం కోసం కన్నా తల్లి లాంటి పార్టీ నీ విడిచి వెళ్ళడం విడ్డూరం అన్నారు. ఇలాంటి వారికి గుణపాఠం చెప్పాలని ఈ సందర్భంగా వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలలోనే పార్టీ బీటలు వీస్తున్నాయి అని దయచేసి కార్యకర్తలు బి ఆర్ఎస్ పార్టీ నీ మారవద్దు అని రెండు చేతులు జోడించి వేడుకున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, నల్లమల్ల లో కార్యకర్తలే పెద్దపులు అని ఆయన అన్నారు ఐపీఎస్ పదవి కాలం ఆరు సంవత్సరాలు ఉన్న ప్రజలకు ప్రజా సేవకోసం వదులుకోవడం జరిగింది అన్నారు. పదవుల కోసం రాజకీయం చేయడం లేదని నాపై కొంతమంది కావాలని విమర్శలు చేస్తున్నారు అన్నారు. నల్లమల పులులు బి ఆర్ఎస్ కార్యకర్తలు అన్నారు కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా ఆదుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ ఎడ్మ సత్యం మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహారెడ్డి,మాజీ మండల అధ్యక్షుడు విజయ్ గౌడ్, నియోజకవర్గంలోని అన్ని మండలాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఉదయం రూ .చార్జి 30 సాయంత్రం చార్జీ రూ .50

**ఖంగు తిన్న ప్రయాణికులు.**

**ఇదేనా కాంగ్రెస్ మార్పు అంటూ ప్రయాణికుల విమర్శ..**



**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి)**రాఖీ పండుగ వేళ పురుషులపై ఆర్టీసీ పెనుబారం మోపింది.. శుక్రవారం ఉదయం నార్మల్గా ఉన్న ఆర్టీసీ చార్జీలు సాయంత్రం కల్లా అమాంతంగా పెరిగిపోయాయి.. దీంతో ప్రయాణికులు ప్రభుత్వంపై మండిపడ్డారు. గండి కోట రాజు అనే వ్యక్తి కల్వకుర్తి నుంచి వెల్దండకు ఉదయం రాగ ఆర్టీసీ బస్సులో రూ. 30 చార్జి తీసుకున్నారు.. అదే వ్యక్తి తిరిగి కల్వకుర్తికి సాయంత్రం వెళుతుండగా రూ. 50 చార్జి తీసుకోగా ఇదేమిటని కండక్టర్ ప్రశ్నించగా రాఖీ పండుగ సందర్భంగా ప్రభుత్వం రేట్లు పెంచిందని మేమేం చేయలేమని జవాబు ఇచ్చారు.. దీంతో ప్రయాణికుడు కంగుతిన్నాడు.. మహిళలకు ఉచితం అంటూ పురుషులపై ఇలా చార్జీలు మోపడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.. ఇదేనా కాంగ్రెస్ మార్పు అంటూ మండిపడ్డారు.. రాఖీ పండుగ వేళ అక్కాచెల్లెళ్లకు అన్నదమ్ములు బహుమతిలిస్తే ప్రభుత్వం పురుషులకు చార్జి మోపి బహుమతి ఇచ్చిందా అంటూ ప్రశ్నించారు.. ప్రజలు దీన్ని గమనించాలని అన్నారు.

## భక్తి శ్రద్ధలతో ఘనంగా వరలక్ష్మి వ్రతాలు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలంలోని మార్చాల గ్రామం శివాలయంలో వరలక్ష్మీ వ్రతం సందర్భంగా మహిళలు అమ్మ వారికి ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహిళలు ఉదయానే లేచి భక్తిశ్రద్ధలతో పూజలు ప్రారంభించారు. వరలక్ష్మీ దేవి విష్ణుమూర్తి భార్య, లక్ష్మీదేవి అవతారంగా భావిస్తారు. ఈ రోజున స్త్రీలు ఉపవాసం ఉండి, వరలక్ష్మీ దేవిని భక్తితో పూజిస్తారు. తమ కుటుంబసభ్యుల ఆరోగ్యం, సుఖం కోసం దీవెనలు కోరుకుంటారు. ఈ కార్యక్రమంలో, గ్రామ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పత్య నాయక్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఆమనగల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు సత్య నాయక్ జన్మదినం సందర్భంగా పట్టణంలో నిర్వహించిన జన్మదిన వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మిషన్ భగీరథ రాష్ట వైస్ ఛైర్మన్ ఉప్పల వెంకటేష ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో, సర్పంచుల సంఘం మాజీ మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తాండ్ర,పోతేపల్లి మధ్యలో పౌల్ట్రీ ఫాములు నిర్మించొద్దని గ్రామస్తుల నిరసన



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండల పరిధిలోని తాండ్ర, పోతేపల్లి,లింగారెడ్డి పల్లి గ్రామాల పరిధిలో పౌల్ట్రీ ఫాములు నిర్మాణాలు చేపట్ట వద్దు అని గ్రామస్తులు ధర్నాకు దిగారు. దాదాపుగా 60 ఎకరాల విస్తీర్ణంలో పౌల్ట్రీ ఫామ్ లు కట్టడంతో కోళ్ల పెంపకం ద్వారా గ్రామ ప్రజలకు అనేక అనారోగ్య సమస్యలు వస్తాయని ఈ సందర్భంగా ఆయా గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు,అధికారులు వెంటనే పౌల్ట్రీ ఫామ్ లకు అనుమతులు ఇవ్వకూడదని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో, వావిళ్ళ సంజీవ్ యాదవ్, కాయితి సాయిరెడ్డి,బొల్లి ఈశ్వరయ్య, ఆంజనేయులు, అలీ, వావిళ్ళ వెంకటమ్మ, రాజశేఖర్, రంగయ్య, మల్లేష్ మరియు గ్రామస్తులు నిరసన కార్యక్రమంలో ఉన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలంలోని గుండూరు గ్రామానికి చెందిన పోతనపల్లి శేఖర్ అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. ఈ విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాష్ రావు ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాష్ రావు, బిఆర్ఎస్ కార్యకర్తలు పోతనపల్లి కృష్ణయ్య, బండి లక్ష్మయ్య, నాగేంద్రం, మాధవరెడ్డి, మెంట వెంకటేష్, పోతరపల్లి పరుశురాములు, తుమ్మలజంగయ్య మల్లేష సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తిలో ఘనంగా వరలక్ష్మి వ్రతాలు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**కల్వకుర్తి పట్టణంలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో వరలక్ష్మీ వ్రతం సందర్భంగా మహిళలు అమ్మ వారికి ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహిళలు ఉదయానే లేచి భక్తిశ్రద్ధలతో పూజలు ప్రారంభించారు. వరలక్ష్మీ వ్రతం అనేది హిందూ సంప్రదాయంలో ఒక ముఖ్యమైన పండుగ. వరలక్ష్మీ దేవి విష్ణుమూర్తి భార్య, లక్ష్మీదేవి అవతారంగా భావిస్తారు. ఈ రోజున స్త్రీలు ఉపవాసం ఉండి, వరలక్ష్మీ దేవిని భక్తితో పూజిస్తారు. తమ కుటుంబసభ్యుల ఆరోగ్యం, సుఖం కోసం దీవెనలు కోరుకుంటారు. ఈ కార్యక్రమంలో, జూలూరు రమేష్ బాబు, శ్రీధర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

